# టపా టపా

ట్రపా టపా రాజ్యంలో తంతి తపాలా శాఖ అస్తవ్యస్తంగా పని చేస్తున్నదని ఆ దేశపు రాజు గారికి చాలా ఫిర్యాదులొచ్చాయి. పరిస్థితి గ్రహించి తన అమాత్యులలో ఉత్తరకుమారుడు అనే వానిని ఆ శాఖ మంత్రిగా నియమించాడు రాజు. అతనిమీద ఆ సంస్థను సత్వ

నిర్ణయాలు తీసుకునేందుకు ఉత్తరకుమారుడు ఒక కమిటీ వేసాడు. కమిటీతో కూలంకషంగా చర్చించి ఉత్తరాల సత్వర బట్వాడాకు ఒక పథకం ప్రవేశపెట్టాడు. దానిపేరు 'తంతి కపోత పథకం'-అంటే పావురాల ద్వారా ఉత్తరాలు పంపించడం. ఆయన సూక్ష్మ బుద్ధిని

నిరసన తెలియజేసారు. కపోతం గురించి రాజధానిలో అంతా వేట ప్రారంభించారు పోలీసుల బలగాలు కూడా రంగంలోకి దిగాయి. చివరకి నెలరోజుల తర్వాత రాజధానికి వచ్చిన ఒక ఎక్స్‌ప్రెస్ ట్రయినులోనుండి ఆ కపోతం తీగ్గా దిగింది. ట్రయిన్లు ఉంటూం

రమే సంస్కరించవలసిన బాధ్యత పెట్టాడు. పదవీ బాధ్యత స్వీకరించగానే సదరు ఫిర్యాదులన్నీ పరిశీలించాడు ఉత్తరకుమారుడు. ఉత్తరాల బట్వాడాలో అనూహ్యమైన జాప్యం జరుగతోందని కొందరు రాస్తే మరికొందరు నలభై మైళ్ళ దూరం ప్రయాణానికి ఉత్తరానికైతే ఐదు రోజులు, టెలిగ్రాం చేరడానికి వారం రోజులు పడుతోందని వాపోయారు. ఇక టెలిఫోను ద్వారా మాట్లాడదామంటే కాల్ బుక్ చేసిన పదిరోజులకు కాని లైను దొరకటం లేదని చాలామంది ఫిర్యాదు చేసారు.

ఆ శాఖను గురించి ముఖ్యమైన

ప్రజలందరూ హర్షించారు. దానికి ప్రారంభోత్సవం ఉత్తర కుమారుడే స్వయంగాచేసాడు రాజ్యంలో ఒక మారుమూల గ్రామంలో, రాజధానికి ఉత్తరాలు తీసుకువెళ్ళే తంతి కపోతాన్ని ఆయన స్వయంగా ఎగురవేసాడు. సాక్షాత్తూ టపా టపా-దేశాధినేతకు చేరవలసిన ఆ ఉత్తరం కోసం, దానిని తెచ్చే తంతి కపోతం కోసం రాజధానిలో పోస్టలు సిబ్బంది యావత్తూ ఆత్రుతగా ఎదురుచూసేరు కాని ఎంతకీ ఆ తంతి కపోతం జాడ కనిపించలేదు. అదేమయిపోయిందో ఎవరికీ అమూకీ తెలియలేదు. రాజాగారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజలు

డగా ఎగిరే శ్రమ ఎందుకని, అది తిరిగ్గా రైలు ప్రయాణం చేస్తూ వచ్చిండి. ఈ సంఘటనతో దేశమంతటా తంతి కపోత పథకానికి విరసన వ్యక్తమయింది. ఇలా ఈ పథకం విఫలమయింది. తంతి కపోతం రాజధానికి ఆలస్యంగా రావడానికి కారణం-అది ముచ్చటపడి ఎక్కిన రైలు విపరీతమైన ఆలస్యంతో నడవడమేనని తేల్చివేసి, తప్పంతా రైల్వే శాఖమీదకు నెట్టివేసి చేతులు దులుపుకున్నాడు ఉత్తర కుమారుడు. అవును కాబోలనుకుని రాజు, ప్రజలు తాత్కాలికంగా శాంతించారు.

ఉత్తర కుమారుడు మళ్ళీ కమి

టీతో చర్చించి, మరో ఆశ్చర్యకర మైన పథకాన్ని ప్రవేశపెట్టాడు. ఈ పథకం ద్వారా ఉత్తరాలు తొందరగానే బట్వాడా అవుతాయని నూటికి నూరు పాళ్ళు గ్యారంటీ ఇచ్చాడు. దీనికి 'స్వంత టపా పథకం' అని పేరుపెట్టాడు. దీని ప్రకారం ఉత్తరం వ్రాసిన వ్యక్తి ఆ ఊరి పోస్టాఫీసులో ముద్ర వేయించుకొని, తానే స్వయంగా అది చేరవలసిన చోటుకి తీసుకెళ్ళి, అక్కడ పోస్టాఫీసులో మళ్ళీ ముద్ర వేయించుకొని, దాని చిరునామాదారునికి అందజేయడం. కాని ఈ పథకమూ ప్రజలకు నచ్చలేదు.

ఈసారి ఉత్తర కుమారుడు కమిటీతో చాల తీవ్రంగా సమాలోచనలు చేసాడు. కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోబడ్డాయి.

నలభై మైళ్ళ దూరం కార్డు అయిదు రోజుల్లోనే చేరిపోతోందంటే అది అతి తొందరగా బట్వాడా అవడంవల్లనే అని ప్రకటించబడింది. అదే దూరం టెలిగ్రాం వారం రోజుల్లోనూ, ట్రంకాలు పదిరోజుల్లోనూ చేరుతుంది. పదిరోజుల్లో చేరే ట్రంకాలు చార్జీ కన్నా, అయిదు రోజుల్లోనే చేరే కార్డు ధర తక్కువగా ఉండడం సబబు కాదన్నారు. అంచేత ఉత్తర కుమారుడు అప్పటికున్న టెలిఫోన్ చార్జీకి టెలిగ్రాం చార్జీ రెట్టింపు చేసాడు. కార్డు ధర టెలిఫోన్ చార్జీ మూడింతలు చేస్తూ వెంటనే **ఒక ప్రకటన** జారీ చేసాడు.

ప్రభుత్వానికి లాభదాయకంగా ఉందని తోచడంవల్ల టపాటపా దేశపురాజు ఆ ప్రకటనకి ఎంతో సంతోషించాడు. *

డాక్టర్ బి.ఎస్. ఎస్.మూర్తి

